16 MAY 2020

ANDHRA JYOTHI

## కరోనా నియంత్రణపై మంత్రి మల్లాడి సమీక్ష

యానాం. మే 15: ఇతర ప్రాంతాలనుంచి యానాం వచ్చిన వారిని క్వారంటైన్‌కు తరలిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. పరిపాలనాధికారి కార్యాలయంలో కరోనా నియంత్రణ చర్యలపై శుక్రవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వఅతిథిగృహం, బీసీ హాస్టళ్లలో ఏర్పాటు చేసిన క్వారంటైన్ కేంద్రాల్లో ఉన్న వారిని ఆయన పరామర్శించారు. వారికి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. 28రోజులు క్వారంటైన్ పూర్తయితే ఇళ్లకు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎస్పీ భక్తవత్సలల్, అధికారులు పాల్గొన్నారు.

16 MAY 2020

ENADU

**యానాం :** పదో తరగతి విద్యార్థులకు పరీక్షల తేదీలను ప్రకటించిన నేపథ్యంలో ఆన్‌లైన్‌లో పునశ్చరణ తరగతులు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ డైరెక్టర్ పీటీ రుద్రగౌడ తెలిపారు. ఉపాధ్యాయులకు నేటినుంచి శిక్షణ ఇవ్వనున్నామన్నారు.

**యానాం :** మెట్టకూరులోని ఆదిఆంధ్రపేట, రమాబాయినగర్ గ్రామాల్లో దాతలు సమకూర్చిన నిత్యావసరాలను మంత్రి మల్లాడి శుక్రవారం పంపిణీ చేశారు.

SAKSHI

16 MAY 2020

## ఆసుపత్రి ఓపీడీ సమయ వేళల పొడిగింపు

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువ మందికి సేవలు అందించాలనే ఉద్దేశంతో ఓపీడీ రిజిస్ట్రేషన్ సమయవేళలు పొడిగించాలని ఆరోగ్యశాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసిందని డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌సర్వీసెస్ డాక్టర్ ఎస్.మోహన్‌కుమార్ తెలిపారు. ఈ నెల 17 తరువాత ఆసుపత్రులకు ఎక్కువ మంది వస్తారని ఓపీడీ రిజిస్ట్రేషన్ సమయ వేళలను ఉదయం 11 నుంచి 12 గంటలవరకు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలిపారు.